మార్నింగ్ ఎడిషన్

# వాస్తవం

డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం
25.06. 2025




# గీత దాటితే వేటే

## ➤ఇన్‌ఛార్జ్ మంత్రులపై సీఎం అసహనం

- పనిచేయకపోతే డిమోషన్.. పనిచేస్తేనే ప్రమోషన్
- పనిచేయనివారిని పక్కన పెట్టుడే
- రాష్ట్రంలో పదేళ్లు అధికారం కాంగ్రెస్‌దే
- పార్టీ,ప్రభుత్వం జోడెద్దుల్లాగా పనిచేయాలి
- 2029 ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- నేతలకు సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్

➤వివరాలు.. 13లో..

ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు.మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు.



## గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడతాం

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్



గోదావరి జలాలపై రాష్ట్ర అసెంబ్లీలో చర్చ పెడతాం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రాజెక్టుల పేరు, ఊరు మార్చి కేసీఆర్ లక్ష కోట్లు కొల్లగొట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

➤వివరాలు..07లో..

## బనకచర్లపై బాబుతో చర్చలు ఎందుకు?

### చిత్తశుద్ధి ఉంటే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లండి
### ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

13లో..



ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై వెళ్లాల్సింది చంద్రబాబుతో చర్చలకు కాదు.. అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాజకీయాలకతీతంగా బోనాలు చేసుకుందాం

### మంత్రి పొన్నం



నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు.

5

## నాడు సాగు పండుగ.. నేడు దండగైంది: కేటీఆర్



**హైదరాబాద్ :** దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవ సాయం పదేళ్ల కేసీఆర్ పాలనలో పండగైందని, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మళ్లీ దండగైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంగళవారం తన ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను పోస్టు చేస్తూ ప్రశ్నలు సంధించారు. "రూ.10 వేల రైతుబంధు స్థానంలో రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు దండుకుని రూ.12 వేలకు కుదించడం సంబరమా? రైతు భరోసా రెండు సార్లు ఎగ్గొట్టి ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఆగమేఘాల మీద డబ్బులు వేయడం సంబరమా? వ్యవసా యం అంటే రైతు భరోసా ఒక్కటేనా?" అని ప్రశ్నించారు. కరోనా విపత్తులోనూ రైతుబంధును ఆపకుండా ఇచ్చి, ఊరూ రా పంటల కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు అండగా నిలబడి దేశానికి ఆదర్శంగా నిలిచిన చరిత్ర బీఆర్ఎసదని పేర్కొన్నారు. రూ.5 లక్షల రైతు బీమాతో ధీమానిచ్చామన్నారు. 'రైతు భరోసా ఎగ్గొట్టి.. రైతు బీమాను పక్కనపెట్టి.. రుణ మాఫీని తుంగలో తొక్కి.. క్వింటాలుకు రూ.500 బోనసకు సున్నంపెట్టి.. కల్లాల్లోని ధాన్యం కొనకుండా కన్నీళ్లు పెట్టించి.. రైతులను పండగ చేసుకోమంటారా? కాంగ్రెస్ మోసాలకు గుణపాఠం తప్పద'న్నారు.

# ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నీళ్ల కొరత

### రోగులను చేర్చుకోని సిబ్బంది

### బిఆర్ఎస్ రామగుండం యువజన విభాగం నాయకుడు చిట్టవేణి వేణుగోపాల్

వాస్తవం : గోదావరిఖని



గోదారిఖని ప్రభుత్వాసుపత్రిలో నీళ్ళ కొరతతో రోగులను డిచ్చార్జ్ చేసి సోమవారం తరువాత మళ్ళీ వచ్చి చేరాల ని తిరిగిపంపిస్తున్న వైనం చోటుచేసుకున్నదని బిఆర్ ఎస్ రామగుండం యువజన విభాగం నాయకుడు చిట్ట వేణి వేణుగోపాల్ విమర్శించారు. నీటి కొరతతో ఆపరే షన్ అవసరం ఉన్న రోగిని సైతం పంపించారన్నారు. ఇంత పెద్ద ఆసుపత్రిగా ఉండి మెడికల్ కాలేజ్ కలిగిన హాస్పటల్లో నీళ్లు లేక రోగులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబబు అనేది అర్థం కావడం లేదన్నారు. ఈ విషయం పై వెంటనే చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజలను భాగస్వామ్యం చేస్తూ

# వన మహోత్సవం

### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణా రావు

### ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి

### రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)




ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్య క్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్య దర్శి కె రామకృష్ణా రావు అన్నారు.సచివాలయం నుంచి సిఎస్ కె రామ కృష్ణారావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్ర మాలపై మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొ న్నారు.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.కె రామ కృష్ణా రావు మాట్లాడుతూ.....2 లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడా నికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌం డింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూ డాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్దిదారులు పూర్తి చేసు కునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మా ట్లాడుతూ.... 6881 దరఖాస్తులను భూ భారతి రెవె న్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 6500 దరఖా స్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి 2500 దరఖాస్తు లకు నోటీసులు జారీ చేశామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టా మని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్ డి ఓ వెంకటేశ్వరరావు డిఆర్డిఓ శేషాద్రి,, జిల్లా వ్యవ సాయ అధికారి అఫ్జలి బేగం, డిసిఓ రామకృష్ణ మున్సి పల్ కమిషనర్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగానికి పరిష్కార మార్గం

# లాభసాటి వ్యవసాయం

### సోమిడి శ్రీనివాస్



వాస్తవం: గీసుకొండ

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సభలో రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ – "ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 శాతం మంది ఉపాధి పొందే వ్యవసాయరంగం, ప్రణా ళికా రహిత ప్రభుత్వాల వల్ల సంక్షోభంలోకి నెట్టబ డుతోంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూతపడి న నేపథ్యంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయా రు. ఈ పరిస్థితిని మార్చాలంటే వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చాల్సిందే. అప్పుడే నిరుద్యోగానికి శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని తెలిపారు. రైతాంగానికి కేవలం నగదు పథకాలతో కాకుండా, శాశ్వత భద్రత కల్పించే విధంగా వ్యవసాయ అభివృద్ధి పట్ల ప్రభుత్వా లు దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజ య్య, జిల్లా కమిటీ సభ్యులు పోలబోయిన పైడి, మం డల సభ్యులు పెండ్లి శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, కొమ రయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు

### సమాజ ఐక్యత, ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం

### గ్రామశాఖ అధ్యక్షుడు మొలుగూరి రాజు



వాస్తవం : సైదాపూర్ :

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా వెన్నంపల్లి లో జెండా గద్దె నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు గ్రామశాఖ అధ్యక్షుడు మొలుగూరి రాజు మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైదాపూర్ మండల ఇన్చార్జ్ మారెపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకుడు మొలుగూరి అశో క్ మాదిగ, సైదాపూర్ మండల అధ్యక్షుడు సంగాల తిరుపతి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు రాజు మాదిగ మాట్లాడుతూ జులై 07 న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ వేడుకను గ్రామం లో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జెండా గద్దెల నిర్మాణం ఎమ్మార్పీఎస్ చరిత్ర, సమాజ ఐక్యత, ఉద్యమ స్ఫూర్తికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షుడు సంగాల మహేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మారుపాక తిరుపతి మాదిగ, కుల పెద్ద మనుషులు మొలుగూరి రవీందర్ మాదిగ, మొలుగూరి వెంకటయ్య మాదిగ, మొలుగూరి ఐలయ్య మాదిగ, మరుపాక సమ్మయ్య మాదిగ, మొలుగూరి స్వామి మాదిగ,దప్పు శ్రీను మాదిగ,మొలుగూరి హరీష్ మాదిగ,మొలుగూరి అజిత్ మాదిగ పాల్గొన్నారు.

PUBLISHED,OWNED BY BANDARI MARUTHI ON BEHALF OF SRK MEDIA 8-1-401/1, KATTARAMPUR, KARIMNAGAR, TELANGANA,9618181112: EDITOR-IN CHIEF: MANASANI KRISHNA REDDY

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కేశవపట్నం ఎస్సై శేఖర్

**శంకరపట్నం: వాస్తవం :**
విద్యార్థులు యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కేశవపట్నం ఎస్సై కె. శేఖర్ అన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మంగళవారం మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించాలి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలి అనే సందేశంతో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కేశవపట్నం ఎస్సై శేఖర్ హాజర య్యారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్ర వ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలను వివరించారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు, యాంటీ డ్రగ్స్ అనే అంశం పైన వ్యాసరచన, నినాదాల రచన, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై శేఖర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్





సరిత,ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు ,సతీష్ కుమార్, కనక లక్ష్మి, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లికి వందనం

**వాస్తవం : చేవెళ్ల**
తల్లికి వందనం కార్యక్రమంలో ఈ రోజు చేవెళ్ల మున్సిపాలిటీలో గవర్నమెంట్ హై స్కూల్లో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించిన వారు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమం అంటే ప్రతి ఒక్క భారతీయుడు వాళ్ళ తల్లి పేరుపైన చెట్లు నాటాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం అశోక్ ,మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ప్రవీణరెడ్డి, కృష్ణ మోహన్, గణేష్, మహేశ్వర్, ప్రకాష్ ,శంకర చారి, జై సింహ, హన్మంతు, యాదయ్య పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంచార్జ్)**
"నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలుర), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలుర)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి






ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించాలి



**వాస్తవం: సిరిసిల్ల**
కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని , కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దు, ఇతర డిమాండ్లతో దేశంలోని,రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆధ్వర్యంలో జూలై 9 న చేపట్టబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాలలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు అందరు పాల్గొంటున్నారని మంగళవారం సిఐటియూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా కార్మిక శాఖ అధికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పంచాయతీ శాఖ అధికారిలకు పారిశ్రామిక వివాదాల చట్టం – 1947 సెక్షన్ – 22 , సబ్ సెక్షన్ (1) ని అనుసరించి సమ్మె నోటీసులను అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వర్కర్స్ యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారు పేర్ల సమస్యను పరిష్కరించాలి

**వాస్తవం:8వ ఇంక్లైన్ కాలనీ**
స్థానిక 8వ ఇంక్లైన్ కాలనీ యూనియన్ ఆఫీసులో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నయ్య మాట్లాడుతూ, వకీల్ పల్లె మైన్ కార్మికుడు గోదాల రవీందర్ కుమార్ ట్రామర్ కులము మార్పిడి జరిగినందున ఆ కులం మార్పిడి మీద ప్రెస్ మిత్రులకు వివరిస్తూ కార్మికుల ఈ.పి.ఆర్ డాటా అనేది ఉద్యోగము తీసుకునే ముందే అన్ని వివరాలు రాసుకొని ఉద్యోగము ఇస్తారు.ఉద్యోగం ఎక్కినప్పుడు ఈ.పి.ఆర్ డాటా లో గోదాల రవీందర్ కుమార్ కులము ఎస్సీ నేతకాని అని ఉన్నది.కానీ కంప్యూటర్ వచ్చిన తర్వాత ఈయన కులము ఎస్సీ మాదిగ అని ఫీడ్ చేయడం మూలాన పిల్లల భవిష్యత్తు గురించి వారి కుమారుని ఉద్యోగరీత్యా కూడా ఇబ్బందులు అయ్యే పరిస్థితి ఉన్నందున కంపెనీ యాజమాన్యానికి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా అప్లికేషన్ కూడా పెట్టి యాజమాన్యంతో మాట్లాడితే నాలుగు సంవత్సరములు నుండి ఇప్పటి వరకు తిప్పుతూనే ఉన్నారు. ఈ సమస్య పరిష్కారం చేసే బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నది సర్వీసులో ఉన్న కార్మికునికి ఇన్ని ఇబ్బందులు చేసి కులము వర్జినల్ మారడానికి ఏమి ఇబ్బందులు అవుతా ఉన్నాయి



.అనేది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్గా యాజమాన్యాన్ని ప్రశ్నిస్తా ఉన్నాం నాలుగు సంవత్సరాల నుండి ఒక కార్మికుని తిప్పుకోవడమే ఎంతవరకు సమంజసం అని యాజమాన్యాన్ని ప్రశ్నిస్తా ఉన్నాం. ఇప్పటికైనా పర్సనల్ డిపార్ట్మెంట్ కానీ యాజమాన్యం కానీ స్పందించి గోదాల రవీందర్ కుల మార్పిడి చేసి న్యాయం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలనుండి పని చేస్తూ ఉన్న కార్మికులు ఈ మారు పేర్ల సమస్య తో ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేని యెడల కార్మికులు అందరితో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు వైద్య రాజయ్య, గోదాల ఓంకార్,గోదాల రవీందర్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ మెంబెర్ రాజరాపు ప్రతాప్ మృతి

**విషాదం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కడియం, మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

వాస్తవం :ధర్మసాగర్





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా సేవలందించిన రాజరాపు ప్రతాప్ గత కొద్ది రోజులగా అనారోగ్యం కారణంగా బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజరాపు ప్రతాప్ మరణం పార్టీకి తీరనిఅని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాజరాపు ప్రతాప్ సామాజిక న్యాయ పరిరక్షణకు, ఎస్సీ ఎస్టీ హక్కుల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని వారి మరణం నాకు వ్యక్తి గతంగా తీరనిలోటు మాజీ ఎమ్మెల్యే రాజయ్య విషాదం వ్యక్తం చేశారు.కాజీపేట లోని ఫాతిమానగర్ వారి స్వగృహం నందు ప్రతాప్ పార్థివా దేహానికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి,తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య,మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,పలువురు నేతలు నివాళులు అర్పించారు.

# కోటపల్లి మండలంలో రైతు సంబరాలు

వాస్తవం:చెన్నూర్ ఆర్సి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోటపల్లి మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మ రాజమల్ల గౌడ్ కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ ప్రసాద్ తివారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్ దుర్గం వెంకటస్వామి బన్సీ నాయక్ తోట అశోక్ కామెర సంపత్ బోయిని నగేష్ దౌర ఆకుదారి రమేష్ శశి పాల్ రెడ్డి కొండు వెంకటేష్ గుర్రం సమ్మయ్య పటేల్ రాళ్ళబండి వెంకటేష్ పాయిద మహేష్ జెల్ల వెంకటస్వామి మల్లి కార్జున్ పోచం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు (గోండు) రైతుల ఫిర్యాదు

**తమ తాత ముత్తాతల నుండి సేద్యం చేస్తున్న భూమిని తహసీల్దార్ అడ్డుకుంటున్నారని ఆరోపణ**

**ఇప్పటికైనా కోర్టు ఉత్తర్వులను గౌరవించి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు చిన్నకొల్వాయి గ్రామస్తుల విజ్ఞప్తి**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 (వాస్తవం):**



తమ తాత ముత్తాతల నుండి సేద్యం చేస్తున్న భూమికి బీర్పూర్ మండల తహసీల్దార్ అడ్డుపడుతున్నారని ఇదే మండలానికి చెందిన చిన్నకోల్వాయి గ్రామంలోని గోండు కులానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. తమ గ్రామ శివారులో గల సర్వే నెం. 306 లోని వ్యవసాయ భూమిని ఏండ్ల తరబడి సేద్యం చేస్తున్న తరుణంలో కొంతమందితో వివాదం ఏర్పడంతో అప్పుడున్న ఆర్డీఓ. తహసీల్దార్ లు గొడవలు సర్దుమనుగు చేయడానికి ఎవరు ఈ భూమిలోకి వెళ్ళవద్దవని సూచించడంతో కోర్టు ను ఆశ్రయించామని తెలిపారు. హై కోర్టులో డబ్ల్యు.పి నెం. 14533/2014 తో కేసు వేయగా ఆర్డీఓ. తహసీల్దార్లు హాజరు కాకపోవడంతో ఇక మీదట ఆ భూమి విషయంలో జోక్యం చేసుకోవద్దని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రస్తుత తహసీల్దార్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హై కోర్టు ఉత్తర్వులను గౌరవిస్తూ తమ పూర్వికుల నుండి సేద్యం చేస్తున్న భూమికి అనుమతులతో పాటు రక్షణ కల్పించి జీవనోపాధి చూపాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశామని చిన్నకొల్వాయి గోండు కులానికి రైతులు తెలిపారు.

# కళాకారులకు ఇచ్చిన మాట అమలు చేయాలి

**కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**



వాస్తవం: సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకి రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల తరపున రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌కి తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకలకారుల అధ్యక్షులు బోజ్జ కనకయ్య, వివిధ రంగాల కళాకారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



వాస్తవం :తంగళ్ళపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ప్రజా పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. రైతు భరోసాతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా వర్షాలతో తడిసిన ధాన్యంతో సంబంధం లేకుండా ప్రతి గింజను కూడా కొనే లక్ష్యంతోని రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

# ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువు

వాస్తవం: వేములవాడ



మై భారత్ ,ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వేము లవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళా శాలలో యోగా దేను పురస్కరించుకొని విద్యార్థిని విద్యా ర్థులకు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన సంఘం నాయ కులు మంద రాజేందర్ మాట్లాడుతూ..భారత ప్రధాని నరేం ద్ర మోడీ ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో యోగా విశిష్టతను తెలియజేస్తూ ప్రపంచ దేశా లు అన్ని యోగ దేను పాటించాలని ప్రతిపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు వికాస్ గౌడ్, మై భారత్ మాజీ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, కళా శాల అధ్యాప కులు నరేష్,నజీర్,మనీష్,వినయ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఈ సంవత్సరం నుండే

# ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంభం

వాస్తవం:హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం ఈ సంవత్సరం నుండే ఇంజనీరింగ్ కళాశాల అడ్మిషన్లను ప్రారంభించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కాలేజ్ తీసుకువచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూత్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఈ ఇంజనీరింగ్ కాలేజీలో నాలుగు కోర్సులకు కేబినెట్ ఆమోదించడం సంతోషదాయకమని అన్నారు. ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

# పేదలను దగా చేసిన బీఆర్ఎస్

**పది ఏండ్లు నిర్వీర్యం అయిన రేషన్ కార్డులు**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేశాం**
**కాంగ్రెస్ సర్కారు పేదల పక్షపాతి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**







వాస్తవం: పెద్దపల్లి అర్బన్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్.కే గార్డెన్స్ లో పెద్దపల్లి మండలం,పట్టణానికి సంబంధించిన 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహసీల్దార్,స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్. ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు.రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు.రేవంతన్న సర్కార్ విద్య,వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళామణులకు మేలు చేస్తున్నామని పెద్దపల్లి చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకోవడం జరిగిందని త్వరలో బస్సు డిపో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొహంలో చిరునవ్వు చూడటమే మా ధ్యేయం అని అన్నారు.రైతులు పండించిన పంటలో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గం లో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘని యంగా జమ చేయడం మనకు గర్వ కారణం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,సింగల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ద్వారా 1,24,292 మంది రైతులు.. రూ.145 కోట్ల లబ్ధి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద రూ. 145 కోట్లకు పైగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,24,292 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 145, 24,03,068 డబ్బులు జమ అయ్యాయని పేర్కొన్నారు.

## దత్తాత్రేయ ఆటోబయోగ్రఫీని అందుకున్న గణేష్ కుమార్

వాస్తవం : జూబ్లీహిల్స్



బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వయంగా వారి జీవిత చరిత్ర గురించి రాసిన 'ప్రజల కథే నా ఆత్మకథ' ఆటో బయోగ్రఫీ పుస్తకాన్ని వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎర్రగడ్డ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, బి.గణేష్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ చేతుల మీ దుగా వారి బయోగ్రఫీ పుస్తకాన్ని అందుకోవడం నాకు గుర్తుండే రోజు అని ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## చందుర్తిలో రైతు భరోసా సంబరాలు



వాస్తవం : చందుర్తి

రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా రూపాయలు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు అందించడం జరుగుతుండగా చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద మంగళవారం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ మర్రి కృష్ణ, పార్టీ నాయకులు బానాలు రవీందర్ రెడ్డి, సంటి యేసుదాసు, సంతపురి బాల్ రెడ్డి, నేతికుంట జలపతి, మ్యాకల గణేష్, పులి సత్యం గౌడ్,దూది శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# డ్రగ్స్ అనర్థాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గితే ,సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్. డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశా లను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్



సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.....డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గీసుగొండ అగ్నిప్రమాద బాధితులకు
## కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం



**వాస్తవం: గీసుగొండ**

ఇటీవల గీసుగొండ గ్రామంలో అగ్నిప్రమాదం కారణంగా ఇల్లు పూర్తిగా కాలిపోయిన దౌడ్ కుమారస్వామి , దౌడు రవి కుటుంబాలకు సహాయార్థంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ముందుకు వచ్చారు. బాధితులను వ్యక్తిగతంగా పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు, వారిని జిల్లా కాంగ్రెస్ నాయకుడు వీరగోని రాజ్ కుమార్, గీసుగొండ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్ ఆధ్వర్యంలో కలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5,000ల చెక్కు అందజేశారు. పునర్నిర్మాణ సహాయానికి సంబంధించిన అంశంపై స్థానిక అధికారులతో మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు మాట్లాడినట్లు సమాచారం. అగ్నిప్రమాద బాధితులకు తమ వంతు సహాయం అందిస్తూ కాంగ్రెస్ నేతలు హృదయపూర్వక మానవతా వైఖరిని చాటారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమాధులు

**కొనసాగుతున్న బడిబాట- అమ్మ మాట అంగన్ వాడీ బాట**

**తక్షణం తొలగించండి ప్రశాంతత కల్పించండి**

**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని యాదవ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం సముదాయంలో సమాధులు ఉన్నాయి. ప్రభుత్వ భూమిలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన పూసలవేర్లు స్థిరపడ్డారు. తల్లిదండ్రులు సంవత్సరాల క్రితం మృతి చెందగా ప్రభుత్వ పాఠశాలలో సమాధులు చేశారు. ఆ స్థలంలోనే ప్రభుత్వ నిధులు మంజూరు కాగా ఆ స్థలంలోనే గొల్లవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మించారు. ప్రభుత్వ నిధులు మంజూరు కాగా అంగన్ వాడీ కేంద్రాన్ని నిర్మించారు. ఉన్న సమాధులు తొలగించకుండా పాఠశాల, అంగన్ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించి గేటు బిగించారు. పాఠశాల విద్యార్థులు, అంగన్ వాడీ చిన్నారులు వస్తే భయపడతారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం సముదాయంలోని సమాధులకు సంవత్సరానికి ఓసారి సున్నం వేసి సంవత్సరీకం నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ పాఠశాల ప్రహరీ కూడా ముందు ఒక్కొక్కరు జిల్లేడు ఇస్తారిలో కొబ్బరికాయ, అరటి పండ్లు, పసుపు కుంకుమ పెడుతుండగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాన్ని గురవుతున్నారు. గొల్లవాడ ప్రభుత్వ ప్రాథమిక





పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం సముదాయంలోని సమాధులను గ్రామపంచాయతీ అధికారులు తక్షణం తొలగించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రాథమిక పాఠశాల బడిబాట, అంగన్ వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో ప్రవేశాలు కొనసాగుతున్నారు. పాఠశాల, అంగన్ వాడీ కేంద్రంకు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### రాజకీయాలకతీతంగా
## బోనాలు చేసుకుందాం
### మంత్రి పొన్నం పిలుపు



**హైదరాబాద్ :** నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయం లోపల కేబుల్ వైర్లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరి చందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం


# పది ప్రతిభ విద్యార్థులకు సత్కారం

## డ్రగ్స్ వద్దు చదువు ముద్దు

## చంద్ర ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సొసైటీ

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

చంద్ర ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పది ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులకు సత్కరించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని నర్సిం గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చంద్ర ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సోసైటి ఆధ్వర్యంలో పద వ తరగతి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు ఎస్ నందిని, ఆర్ అభినవి, పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులకు షీల్డ్ తో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య హాజరైన ఎస్ఐ ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.... ప్రభు త్వ పాఠశాలలలో చక్కని విద్యనందిస్తున్నారని మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, పిల్లలు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని, అలాగే పిల్ల లు డ్రగ్స్ కు అలవాటు పడవద్దని, గుట్కాలు, మందు, సి గరేట్ వాటికి దురంగా ఉండాలని, క్రమశిక్షణతో చదు వుకోవాలని కోరారు. మండల విద్యాధికారి ఎన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడులలో డిజిటల్ విద్య ను అందిస్తున్నారని విద్యార్థులందరు ప్రభుత్వ బడులలో చేరి బడులను బలోపేతం చేయాలని పిల్లల తల్లిదండ్రులు అని విదాలా సహకరించి మన ఊరి ప్రభుత్వ బడులకే





పిల్లలను పంపించే విదంగా చూడాలని కోరారు. చంద్ర ఎడ్యుకేషన్ సోసైటి చైర్మన్ చెన్న మాధవుని రామ రాజు, ప్రధానోపాధ్యాయులు శ్రవణ్, ఉపాధ్యాయులను గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితా లలో వంద శాతం సాధించడం పట్ల అభినందించారు. ఇలాగే ఫలితా లు సాధించాలని సూచించారు. అలాగే మం డలంలోని మానువాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రతిభ ప్రతిభను చూపించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరిం చారు.ఈ కార్య క్రమంలో విశ్రాంత ప్రధానో పాధ్యాయులు డి శ్రీహరి, పాఠ శాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడతాం

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

హైదరాబాద్: గోదావరి జలాలపై రాష్ట్ర అసెంబ్లీలో చర్చ పెడతాం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రాజెక్టుల పేరు, ఊరు మార్చి కేసీఆర్ లక్ష కోట్లు కొల్లగొట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు సీమాంధ్ర పాలకులు తెలంగాణను ఏడారిగా మార్చారని కేసీఆర్ అన్నారని చెప్పారు.చంద్రబాబుతో ఉండాలనుకుంటే టీడీపీలోనే ఉండేవాడినని.. తెలం గాణ కోసమే రాహుల్‌గాంధీ ఆశీస్సులతోనే కాంగ్రెస్ లోకి వచ్చానని ఉద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన 18 నెలల కాంగ్రెస్ పాలనను బేరీజు వేయాలని సూచించారు.మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చెప్పాకే బనకచర్లపై ఏపీ ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టు ఆగిపోవడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణ ప్రాజెక్ట్‌లు ఆగిపోయాయని ఆరోపించారు. ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణం మీరు కాదా అని నిలదీశారు. రైతుల ఆశీర్వాదంతోనే తాను చిన్న వయస్సులో సీఎం అయ్యానని ఉద్ఘాటించారు. భూమి కేంద్రంగానే సాగిన జీవితం.. తెలంగాణ రైతాంగా జీవితమని అభివర్ణించారు. భూమి చుట్టూనే తెలంగా ణలో పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు.రైతులకు ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత రైతులేనని తేల్చిచెప్పారు. కేసీఆర్ ఎగవేసిన రైతు భరోసా నిధులను తాము ఇచ్చామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేశామని వెల్లడించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.20,600 కోట్లతో రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. రైతు బంధు ఇచ్చేందుకు నాడు భూములు అమ్మారని తెలిపారు. రుణమాఫీ కోసం అవుటర్ రింగ్ రోడ్డును కూడా అమ్మేశారని మండిపడ్డారు. 'కేసీఆర్ కుట్రలు కుతంత్రాలతో కృష్ణపై మొదలు పెట్టిన ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదు. కాళేశ్వరం గోదావరిలో కొట్టుకుపో వడానికి కేసీఆర్ అవినీతి కారణం కాదా. నిన్ను ఉరి తీసినా తప్పులేదని అక్కడి రైతులు అంటున్న మాట వాస్తవం కాదా. లక్ష కోట్లు కొల్లగొట్టి వేల కోట్లు చెర బట్టారు. బనకచర్లపై అసెంబ్లీ చర్చ పెడదాం వస్తావా. తేదీ చెప్పండి అదే రోజు అసెంబ్లీ పెడదాం. నువ్వు ఇచ్చిన సలహాతోనే కదా బనకచర్ల దరిద్రం దాపురిం చింది. రాయలసీమను రతనాల సీమ చేస్తా అన్న సన్నాసి నువ్వు కాదా కేసీఆర్. నీ అల్లుడితో మాట్లాడిం చడం కాదు..నువ్వు చర్చకు రా. స్పీకర్‌కు లేఖ రాయి ..అసెంబ్లీలో చర్చిద్దాం. ఒక రోజు కృష్ణాపై, మరో రోజు గోదావరి నీళ్లపై చర్చిద్దాం కృష్ణాలో 512 టీఎం సీల నీరు ఏపీకి రాసిచ్చింది, తెలంగాణకు 299 టీఎంసీలకు ఒప్పుకున్నది నువ్వు కాదా. ఏపీ పట్టిసీమ కట్టింది, రాయలసీమ ఎత్తిపోతలకు జీవో ఇచ్చింది నీ హయాంలో కాదా. తెలంగాణకు మరణ శాసనం రాసింది నువ్వు కాదా. నీకు మోహం చెల్లక ఫాం హౌస్‌లో పడుకున్నావ్. బీఆర్ఎస్ చచ్చిన పాము. అది ఇంకా అధికారంలోకి రాదు. మీరు ఏపీకి సహకరిస్తే సుప్రీంకోర్టుకు వెళ్తామని కేంద్రానికి చెప్పి వచ్చాం. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం ముందుకు తీసుకెళ్తాం. యువకులను ఆదుకుంటాం. 2033వరకు మేమే అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## యూనివర్సిటీ భూముల జోలికి వస్తే

# ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి తప్పదు

**హెచ్చరించిన ఎస్ఎఫ్ఐ నేతలు**

**వాస్తవం: వరంగల్**

కాకతీయ యూనివర్సిటీ భూములపై అక్రమంగా నిర్మా ణాల పథకాలను చేపడుతున్నారని ఆరోపించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) స్థానిక నాయకులు, ప్రభు త్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంపై నిరసనగా స్థానిక ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడికి సిద్ధమవు తున్నట్టు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, "కాకతీయ యూనివర్సిటీ భూ ముల్లో 15 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం కేటాయించాలన్న నిర్ణయం పూర్తిగా ఏకపక్షం. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం" అని వ్యాఖ్యానించారు. ఎవరి అనుమతి లేకుండా తీసుకున్న నిర్ణయం స్థానిక ఎమ్మెల్యే, యూనివర్సిటీ వైస్ చాన్సలర్, పాలక మండలి సభ్యులు ఎవరిని అడిగి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్ర శ్నించారు. గతంలో కూడా యూనివర్సిటీ భూములను




కొందరు ఆక్రమించినా, చర్యలు లేవని గుర్తు చేశారు. సిఆర్పీఎఫ్ డిపార్ట్‌మెంట్ కూడా యూనివర్సిటీ భూమిలో తొమ్మిది నుండి పది ఎకరాలు ఆక్రమించిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హనుమకొండలోని ఎమ్మెల్యేల ఇం డ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నేతలు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, దాసరి అఖిల్, అనిల్, రత్నం, నరేష్, పృథ్వి, పవన్ కుమార్, సందీప్, ప్రదీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ కూల్చివేతకు రంగం సిద్ధం

**ఫంక్షన్ హాల్ కూల్చివేతకు నోటీసులిచ్చిన రాష్ట్ర హైకోర్టు**

**సర్వే నెంబర్ 421/1 లో.. 9 ,30 గుంటల పట్టా భూమి కబ్జా చేసి , 3 ఎకరాల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం, పిటిషనర్ పుస్కూరి నర్సింగరావు ఊరు మందమర్రి**

**వాస్తవం:మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఊరు మంద మర్రి జాతీయ ప్రధాన రహదారికి కొద్ది దూరంలో,. పుస్కూరి నర్సింగరావు అనే వ్యక్తికి 9 ఎకరాల 30 గుంటల వ్యవసాయ భూమి ఉండేది, దీనిని ఇదే గ్రామానికి చెందిన బైర్నేని రఘు అనే వ్యక్తి కబ్జా చేసి, అందులో ని.. 3 ఎకరాలలో.. 2022లో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ గా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టా డని, తనకు తగు న్యాయం చేయా లని హైకోర్టును ఆశ్రయిం చాడు, దానికి రఘు అనే వ్యక్తి ప్రతీకార చర్యగా ..ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పుస్కూరి నర్సింగరావు పైన చేయించాడు .ప్రస్తుతం ఈ కేసును మందమర్రి మండలానికి చెందిన ఎం.వీ గుణ హైకోర్టు లాయర్ ఛాలెంజింగ్ గా తీసుకొని, ఈ కేసు విషయంలో.. పూర్వప రాలను వెలుగులోకి తీసుకొచ్చి, భూమికి సం బంధించిన సరైన ఆధారాలను కోర్టు ముందర ప్రవేశపెట్టాడు .దానికి హైకోర్టు పుస్కూరి నర్సింగ రావుకు చెందిన భూమిని ఇతరులు అన్యా యం గా ఆక్రమించారని కోర్టులో తేలిం ది. ఆక్రమణకు గురైన భూమిలో నిర్మాణం చేపట్టిన ఫంక్షన్ హా ల్ను నాలుగు వారాల్లో కూల్చివేయవలసిందిగా ..దానికి సంబంధిం చిన ఆదేశాలు జారీ చేశారు. 2025 ఆగస్టు మాసంలో ఈ ఫంక్షన్ హాల్ నిర్మా ణాన్ని కూల్చేశారా లేదా అనే దానిపై కోర్టు ముందు వివరణ ఇవ్వాలంటూ.. పట్టణ ఎమ్మార్వో , మున్సిపాలిటీ కమిషనర్ ,పోలీస్ యంత్రాంగానికి తగు సూచనలు జారీ చేశారు.



[3183]

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA, AT HYDERABAD

MONDAY ,THE TWENTY THIRD DAY OF JUNE

TWO THOUSAND AND TWENTY FIVE

:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE B.VIJAYSEN REDDY

WRIT PETITION NO: 6561 OF 2024

Between:

Puskur Narsinga Rao, S/o. Venkata Rama Rao.

Petitioner

AND

1. The State of Telangana, Rep by its Prl. Secretary, Municipal Administration Department, Secretariat, Hyderabad, Telangana State.
2. The District Collector, Mancherial District, at Mancherial, Telangana state.
3. The Revenue Divisional Officer, Mancherial Revenue Division, at Mancherial, Mancherial District ,Telangana state.
4. The Tahsildhar, Mandamarri Mandal, Mancherial District , Telangana state.
5. Mandamarri Municipality, Rep. by its Commissioner, O/o. Mandamarri, Mancherial District, Telangana state.
6. The Dy. Commissioner of Police, Mancherial, Mancherial District, Telangana state.
7. The Circle Inspector of Police, Mandamarri Police Station, At Mandamarri, Mancherial District, Telangana state.
8. Smt. Baimeni Laxmi, W/o. Raghu R/o. Laxmi Bhavani Colony, Burdhagudem, Mandamarri Town, Mancherial District, Telangana State.
9. Baimeni Raghu, S/o. Lachaiah R/o. Laxmi Bhavani Colony, Burdhagudem, Mandamarri Town, Mancherial District, Telangana State.

Respondents

## తెలంగాణ రైతుల ముఖాల్లో
# సంతోషం కనిపిస్తుంది



మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**వాస్తవం న్యూస్ అందోల్**

రైతు భరోసా కింద కాంగ్రెస్ ప్రభుత్వం 100% పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతుల ముఖాల్లో పట్ట రాణి సంతోషం కనిపిస్తుందని, అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల సందర్భంగా జోగిపేట లోని హనుమాన్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ 9 రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రములో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేసి చూయించింది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల అమలు, గృహలక్ష్మి ,రైతు రుణమాఫీ లాంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తు దన్నారు . వచ్చే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ కనుమరుగా అయిపోవడం ఖాయం అన్నారు. అనంతరం హనుమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీగా భాన సంచా లను కాల్చారు. స్వీట్ మంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కా జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, రంగ సురేష్ గుప్తా, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, హరికృష్ణ గౌడ్ మాజీ ఎంపిటిసి డాకూరి వెంకటేష్ పార్టీ అధ్యక్షులు శివరాజ్ నాయకులు అల్లేశ్రీకాంత్, ఆకుల నాగయ్య ,పోచయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలీద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా తెలంగాణ
# రాష్టానికి ఆర్థిక వెన్నుముక



గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పూలపల్లి పృథ్వీరాజ్

**వాస్తవం చేవెళ్ల**

రంగారెడ్డి జిల్లా రైతుల ఎన్నో త్యాగాల చేయటం వల్ల, తెలంగాణ రాష్టానికి ఆర్థిక వనరులు సమకూరాయి.మా జిల్లా రైతులను రాష్ట్రంలో రెండవ పౌరులుగా చూడటం మాకు బాధగా అనిపిస్తుంది.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా మా జిల్లా రైతులను కాంగ్రెస్ పార్టీ అవమానించింది.రేపు సాయంత్రంలోగా రంగారెడ్డి జిల్లా రైతులకు రైతు భరోసా జమ చేయకుంటే నిరవధిక నిరాహార దీక్ష చేస్తాను అని కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరిస్తున్నా

# ఈత పాఠ్యాంశంగా చేర్చాలని వినతి

సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్

**వాస్తవం ఆర్ సి:కుత్బుల్లాపూర్ జూన్ 24:**

జ్యోతిరావు పూలే ప్రగతి భవన్లో విన్నపం ఈత ఒక సాధన పాఠ్యంలో చేర్చాలని ఈత సాధన తెలియక ప్రతి ఏటా ఉమ్మడి రాష్ట్రంలో 1000 నుంచి 1500 మంది విద్యార్థులు చనిపోతున్నారని ఈత పాఠ్యాంశంలో చేరుస్తూ ఈత వచ్చిన వారికి రెండు మార్కులు వచ్చే విధంగా, ఇంట్లో ఉన్న ఇంకుడు గుంత ఉన్న రెండు మార్కులు వచ్చే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని పొడుపు కథ రూపంలో 30 మంది జిల్లా కలెక్టర్లు ,గత ముఖ్యమంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం అని విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎలా చెప్పాలంటే ఈత వచ్చినవారు నోటితో నీళ్ళు చిమ్ముతాడు కాళ్లు చేతులు నీళ్లపై కొడతారు ఈదుకుంటూ పైకొస్తారని చెప్పాలి, ఈత రానివారు నీళ్లు తాగుతారు భయంతో చేతులు పైకి కాళ్లు కిందికి పెట్టి చనిపోతారు అని పిల్లలకు ఉపాధ్యాయుడు చెప్పాలి, ఎవరైనా వెళ్లి లీలల్లో మునిగిపోతూ ఉంటే లాగడానికి ప్రయత్నం చేయడానికి ముఖ్యంగా అక్కడ గట్టు పైనున్న వారు ఒక ధోతి గాని చున్ని గాని తాడు కానీ అందించే ప్రయత్నం, లేదా జుట్టు పట్టి లాగాలి. ఈతరాని వారు దిగితే లాగడానికి ప్రయత్నం చేస్తే మిమ్మల్ని కూడా పట్టుకొని మునిగిపోయే ప్రమాదం ఉంటుందని విద్యార్థులకు చెప్పాలి.ఎవరైనా ఈత నేర్చుకోవాలంటే పెద్దలను తీసుకెళ్లి ఒక ట్యూబ్ గాని ఒక కర్ర గాని తాడు గాని కట్టుకొని నేర్చుకున్న తర్వాతనే నీటిలో దిగాలని పెద్దలు చెప్పాలి, మరి ఉపాధ్యాయులు కూడా విద్యలో బోధించేటప్పుడు ఇతరనిదే నీటిలో దిగరాదని ప్రమాదమని ఈత వచ్చిన నీళ్లు స్పీడ్ గా ఉన్నప్పుడు ఈత కూడా పనిచేయదని చెప్పాలి అలా చెప్పకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నీటి దగ్గరికి



వెళ్లి కప్పలు చాపలు ఈ దిగినట్లుగా ఇదుథామని దిగి చనిపోతున్నారు ఇట్టి విషయమై 20 సంవత్సరాల పోరాటం మొదలు ఇప్పటివరకు కూడా ఎన్నో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చినట్లయితే ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా నేర్చుకుంటాడని ఓ అబ్బాయి ఇంటికి వెళ్ళిన తర్వాత తాత నువ్వు నాయనమ్మని ఈత నేర్పమని అడుగుతాడని సారు రెండు మార్కులు ఇస్తాడట నాకు ఈత నేర్పండి అని చెప్పడం వల్ల వారికి జ్ఞానం వస్తుందని ఈ విషయమై 20 సంవత్సరాల పోరాటమని తప్పనిసరిగా ఈ విషయమై ఇరు రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు ,ముఖ్యమంత్రులు ,పాఠ్యాంశాలు చేర్చే విధంగా ఉత్తర్వులు ఇస్తారని ముకుళిత హస్తములతో కోరుచున్నాను అని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్.

# రైతు భరోసాతో రైతుల్లో ఆనందం

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మారెడ్డి నరసయ్య

**వాస్తవం/ ఎల్లారెడ్డిపేట**

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసాలో 15 ఎకరాలకు 9 వేల కోట్లు రూపాయలు రైతుల ఖాతాల్లో వేయడంతో ఆనందం వ్యక్తం చేశారు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం రైతులను బాగు చేయడమో అని అన్నార ఇప్పటికే రైతుల ఖాతాల్లో రైతు భరోసా క్రింద ఎకరానికి 6 వేలు చొప్పున వేయడం జరిగిందన్నారు. ముందుగా రైతు రుణమాఫీని కూడా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని అన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు దేశంలో ఎ రాష్ట్రంలో లేని విధంగా రైతుల



కోసం ప్రత్యేకంగా ప్రణాళికలను ఏర్పరిచి వారిని బాగుపరచడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇవ్వడంతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకెళ్లడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కార్యదర్శులు లింగం గౌడ్ డైరెక్టర్లు చెట్పల్లి బాలయ్య మండే శ్రీనివాస్ లక్ష్మారెడ్డి నారాయణరెడ్డి సూడిద రాజేందర్ గంట చిన్న లక్ష్మి నాయకులు నంది కిషన్ తదితరు పాల్గొన్నారు.

# రుద్రంగిలో రైతు భరోసా సాయంపై సంబరాలు

**వాస్తవం- రుద్రంగి:**
రుద్రంగి మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా రైతులకు 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్లను కోటి యాభై లక్షల మంది రైతుల ఖాతాలో జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రుద్రంగి మండలంలో 3596 మంది రైతుల ఖాతాల్లో 4,88,16,606 రూపాయల రైతు భరోసాని ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వాని దేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం లో రైతులకు ప్రభుత్వం చేపట్టే అన్ని సంక్షేమ పథకాలు అందదంతోపాటు రైతులకు రైతు బీమా అందుతుందని రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ



కొద్ది రోజుల్లోనే రైతులకు అనేక సంక్షేమ ఫలాలను అందిస్తుందని అన్నారు. రైతు వేదికలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతు భరోసా సంబరాలను మరియు ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గడ్డం శ్రీనివాసరెడ్డి,గండి నారాయణ,మైపలరెడ్డి.తరే లింగం,భైరి గంగ మల్లయ్య,గడ్డం స్వామి,దయాల సీను, దువ్వాక గంగాధర్, లక్ష్మి నర్సయ్య,గంగారజం,మోతె నర్సయ్య, అక్కేనపెల్లి సీను,రైతులు రాజారెడ్డి, లచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కావేరి మండల సమైక్య అధ్యక్షులు ఆధ్వర్యంలో
## నూతన కమిటీకి శిక్షణ తరగతులు



**వాస్తవం/ ఎల్లారెడ్డిపేట**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)-కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక అధ్యక్షతన అన్ని గ్రామ సంఘాలలో నూతనంగా ఎన్నికైన పదాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో అధ్యక్షుల,కార్యదర్శుల, కోశాధికారుల విధులు బాధ్యతల మరియు వివి లో పాటించావాల్సిన ఆర్థిక లావాదేవీల గురించి సెర్ప్ నుండి వచ్చిన సిఆర్పీలు స్రవంతి,కవిత లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక,కోశాధికారి భార్గవి,ఎపియం మల్లేశం, సీసీలు,నాయక్,దేవేందర్,నాగరాజు,సుధాకర్, రమణ,యం.పద్మ,బి. పద్మ,కె.పద్మ,అకౌంటెంట్ రమ పాల్గొన్నారు.

# అమెరికా దురక్రమణ విధానాలను ఖండించండి



సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన

**వాస్తవం: సిరిసిల్ల**
ప్రపంచంలోని దేశాలపై అమెరికా చేస్తున్న దురాక్రమణ విధానాలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం రాజన్న సిరిసిల్లజిల్లా కార్యదర్శి మూషం రమేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఇరాన్ పై అమెరికా చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ..... ప్రపంచంలో సహజ వనరులు ఉన్న దేశాలపైన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధిపత్యం చెలాయించడానికి అమెరికా నిరంతరం దాడులకు పాల్పడుతూ దురాక్రమణ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే ముందుగా ఇజ్రాయిల్ దాడులకు అండగా నిలిచి, ఇప్పుడు తానే నేరుగా రంగంలోకి దిగి ఇరాన్ పై దాడులు చేయడం యావత్ సమాజం వ్యతిరేకించాలన్నారు. ఐక్యరాజ్యసమితి సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఇరాన్ అణు ఆయుధాలను తయారుచేస్తుందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టంగా తెల్పినప్పటికీ కేవలం ప్రపంచంపై ఆదిపత్యాన్ని చెలాయించడానికి తన ఆయుధాల వ్యాపారాన్ని విస్తరించడానికి పాల్పడే ఇటువంటి ఆక్రమణ విధానాలను అందరు వ్యతిరేకించాలన్నారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధ కాంక్ష వల్ల ఇరాన్ చమురు రవాణాకు కీలకమైన హార్మోజు జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నదని అన్నారు యుద్ధాల వల్ల ప్రపంచం వ్యాప్తంగా ప్రజల జీవనోపాదికి తీవ్ర విఘాతం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో కూడా స్వాతంత్ర ఉద్యమ స్పూర్తితో వలస వాద,సామ్రాజ్య వాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడే దేశాలకు అండగా ఉంటామని రాసుకున్నామని నూతన ఆర్థిక విధానాల ఫలితంగా భారతదేశం పై కూడా యుద్ధం ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, మల్లారపు అరుణ్ కుమార్, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు, సూరం పద్మ, నాయకులు మిట్టపల్లి రాజమల్లు, సిరిమల్ల సత్యం, ఉడత రవి, జిందం కమలాకర్, సందుపట్ల పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

### ఇర్విన్ ఎల్లమ్మ దేవాలయానికి
## ఉప్పల ట్రస్ట్ భారీ విరాళం



**వాస్తవం :మాడుగుల**
మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ఛారిటబుల్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మాడుగుల మండలం ఇర్విన్ గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ 51000/- రూపాయలు తన అనుచరుల ద్వారా గుడి కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి అధ్యక్షుడు షేక్ టిప్పు సుల్తాన్ మాజీ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం మాజీ ఎంపీటీసీ కొప్పుల వెంకటయ్య ,మాజీ ఎంపీపీ పబ్బు యాదయ్య, మాజీ సర్పంచ్ రాజమోని జంగయ్య, పగడాల వెంకటేష్, పబ్బు ప్రవీణ్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్ట చర్యలు

డ్రగ్స్ వద్దు- చదువు ముద్దు
చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు

**వాస్తవం: చందుర్తి**
నషా ముక్త్ భారత్ అభియాన్ యాంటి నార్కోటెక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సిఐ జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు చదివే ముద్దు అనే అంశంపై వ్యాస రచన పోటీలు, క్విజ్ వ్యాయామ పోటీలు నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని, యువత డ్రగ్స్ నిర్మూలనకు సోల్జర్ గా మారలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌ను నిర్మూలితం సమాజాన్ని సంరక్షిద్దాం

**వాస్తవం-రుద్రంగి:**
రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా రుద్రంగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా రుద్రంగి ఎస్ఐ మోతీరాం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మందమర్రిలో కాంగ్రెస్‌కు ఖండన సెగ



పార్టీలు ,కండువాలు మార్చే వారితో పుల్లుగా నిండిన మందమర్రి కాంగ్రెస్ ,

వాస్తవం న్యూస్ మందమర్రి :

మంగళవారంమంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం లో.. మంగళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశం లో.. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె. రవీందర్ మాట్లాడుతూ.. మందమర్రి పట్టణంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ చోటా-మోటా లీడర్ల ఆగడాలు మితిమీరుతున్నాయని ,పట్టణంలో ప్రధాన రహదారులకు అడ్డంగా ,పట్టణంలోని వీధుల చివరలలో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ..పెద్దపెద్ద ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తూ ..కాలనీవాసులు అదేవిధంగా వాహన చోదుకుల ప్రాణాలు గాల్లో కలిసే విధంగా విపరీత ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు .దీన్ని నివారించవలసిన పోలీసు అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారనే అనుమానం ప్రజల్లో రేకెత్తిస్తుందన్నారు. ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా గుర్తించబడిన జర్నలిస్టులు, విపరీత ఫ్లెక్సీ ల పై వార్తలు రాసినందుకు వారిపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. వారిని హేళన చేయడం కాంగ్రెస్ పార్టీకి గాని, పట్టణ లీడర్లకు గాని అంత మంచిది కాదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నేడు మందమర్రి పట్టణంలో.. ఈ విపరీత ఫ్లెక్సీల నిర్వహణ, ఇది మన పట్టణానికి సబబు కాదని చెప్పినందుకు, ప్రజా శ్రేయస్సు కోరే జర్నలిస్టుల్ని టార్గెట్ చేస్తూ ..పట్టణంలో పార్టీలు మారుతున్న కొందరు లీడర్లు, కన్ను -మిన్ను కాకుండా మాట్లాడడం అంత మంచిది కాదన్నారు.

ఇప్పటికైనా.. కాంగ్రెస్ పార్టీ పట్టణ లీడర్లు అదేవిధంగా ..ఎమ్మెల్యే ,ఎంపీ ఇలాంటి వ్యక్తులపై పార్టీపర చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ తరపున కోరడమైనది, ఒకవేళ అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోలేని సమక్షంలో ..కాంగ్రెస్ పార్టీ మనుగడకు.. వీరి విపరీత ప్రవర్తన వల్ల మచ్చ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ..మందమర్రి పట్టణ జర్నలిస్టు మిత్రులు అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న బడి 1 బుచ్చయ్య సారుగా పేరుగాంచింది



వాస్తవం /ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఒకప్పటి రెండే బదులుగా ఉండేది ఒకటి చిన్న బడి కొట్టి పెద్ద బడి బుచ్చయ్య సారు ఒకరే స్కూల్లో నడిపేవారు. విద్యాలయాలు చిన్న బడి బుచ్చయ్య సార్ బడిగా పేరుగాంచింది.రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతిఎల్లారెడ్డిపేట.అనేక సంవత్సరాల తరబడి ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కిషన్ దాస్ పేటలోని ప్రైమరీ పాఠశాలలో అనేక సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన బుచ్చయ్య సార్ మృతి చెందారు.కిషన్ దాస్ పేట లో గల ప్రభుత్వ పాఠశాలలో అనేక సంవత్సరాలు పనిచేసి ఇక్కడి ప్రభుత్వ బడి కి "బుచ్చయ్య సార్ బడి" అంటేనే గుర్తింపు ఉండే స్థాయిలో పనిచేసి తన పేరునే బుచ్చయ్య సార్ గా పిలిచేలా చేసుకున్నాడు. మంగళవారం హైదరాబాద్ లో తుది శ్వాస విడిచాడు.బుచ్చయ్య సార్ కు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు.బుచ్చయ్య సార్ మృతి పట్ల గ్రామ ప్రజలుతీవ్ర సంతాపం వెలిబుచ్చారు.

# రైతు భరోసా అందించిన కాంగ్రెస్

**ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి**

**వాస్తవం/ఆత్మకూర్**

గత ఎన్నికల ముందు కవులు రైతులకు నిరుపేద కూలీలకు ఇచ్చిన హామీ రైతు భరోసా పథకం అందిస్తామని ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి కట్టుబడి నిధులను అందించారని ఆత్మకు రోశయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం తో



పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని కొనియాడారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలోకి ఉన్న కూడా రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. కౌలు రైతులను నిరుపేద కూలీలను పట్టించుకున్న దాఖలాలు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందిస్తున్నారని కొనియాడారు.

# శంకరపట్నంలో రైతు భరోసా సంబురాలు

రైతు సంక్షేమం ప్రజా పాలన లక్ష్యం

శంకరపట్నం ప్రతినిధి వాస్తవం:

రైతు సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం అని పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ వేశారు. పీసీసీ సభ్యులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.ప్రజా పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని



అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు, బండారి తిరుపతి, కవ్వ పద్మ, చింతి రెడ్డి పద్మ, గట్టు తిరుపతి గౌడ్, రెడ్డి పవన్ కుమార్, కీసర సంపత్, ఇస్మాముద్దీన్, రాజిరెడ్డి, దేవునూరి కిష్టయ్య, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కొడిమ్యాల, వాస్తవం**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు అలాగే నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం 5,00,000/- రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు. తదానంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకు సంబందించిన 22,02,552/- విలువగల 22 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిని హత్య చేసిన కసాయి కూతురు

**తమ ప్రేమకు అడ్డు వస్తుందని కోపంతో,**
**ప్రియుడితో కలసి కన్న తల్లిని హత్య చేసిన కూతురు**

**వాస్తవం ఆర్ సి:కుత్బుల్లాపూర్ జూన్ 24:**

కన్న తల్లి అని చూడకుండా కుమార్తె దారుణానికి ఒడిగట్టింది.తన ప్రియుడు అతని సోదరుడితో కలిసి హత్య చేసింది. అయితే ఈ దారుణానికి పాల్పడిన ముగ్గురూ మైనర్లే కావడం విశేషం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. కసాయి కూతురు కన్న తల్లి అని చూడకుండా ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎన్ ఎల్బీనగర్‌లో నివాసముండే సట్ల అంజలీని తన ప్రియుడితో కలిసి గొంతు నులిమి, సుత్తితో తలపై కొట్టి కుమార్తె తేజశ్రీ ( 16 ) హత్య చేసింది. తన ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలిసి తల్లి మందలించిందనే కోపంతో ఈ దారుణానికి పాల్పడింది. తేజశ్రీ తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్లా యశ్వంత్(18)తో కలిసి హత్యకు పాల్పడింది. కాగా తేజశ్రీ (16) పదవ తరగతి చదువుతోంది. 8 నెలల క్రితం ఇంస్ట్రోగ్రామ్ లో పరిచయమైన లవర్ బాయ్ తో హత్య చేయించింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ హత్యకు పాల్పడిన అందరూ మైనర్లే కావడం గమనార్హం. ఈనెల 19న ఇంట్లో నుంచి మైనర్ బాలిక తేజశ్రీ ప్రియుడుతో ఏకాంతంగా గడిపేందుకు





వెళ్లిపోయింది. దీంతో కూతురు కనిపించకపోవడంతో తల్లి అంజలి అల్లాడిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ప్రియుడు శివ మైనర్ బాలికను తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాడు. దీంతో పోలీసులు శివకు నోటీసులు ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో తమను విడదీస్తున్నతల్లిని చంపేయాలని కుమార్తె తేజశ్రీ నిర్ణయించుకుంది. ప్రియుడు శివ, అతని సోదరుడి సహాయంతో చున్నీతో మెడను బిగించి హతమార్చాలని వారు ప్రయత్నించారు. అయితే అప్పటికి ఆమెకు ప్రాణం పోకపోవడంతో సుత్తి తో తలపై పలుమార్లు బలంగా మోదీ చంపినట్లు నిందితులు ఒప్పుకున్నారు. తల్లిని హత్య చేసింది. తన ప్రేమకు తల్లి అడ్డొస్తోందనే కోపంతో తల్లిని హత్య చేసింది.

## మంథని జేఎన్టియు కళాశాలలో క్రీడాదినోత్సవం




**వాస్తవం:రామగిరి**

మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్రీడాదినోత్సవం నిర్వహించారు. కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విజేతలకు ముఖ్యఅతిధిగా హాజరైన ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడుతూ యూనివర్శిటీ అనుబంధ కళాశాలల్లో ఎక్కడా లేని విధంగా మంథని కళాశాలలో క్రీడా సౌకర్యాలు ఉన్నాయన్నారు.వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించు కోవడం లేదని,ప్రతి ఏటా ఆటలు ఆడే వారి సంఖ్య తగ్గుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కళాశాలకు విచ్చేసిన వైస్ ఛాన్స్ లర్ అడిగిన వెంటనే మూడు షటిల్ బ్యాడ్మింటర్కు సింథటిక్ కోర్టులు,కబడ్డీకి సింథటిక్ రబ్బరు మ్యాట్లు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే బాలుర హస్టలు జిమ్ వరికరాలు వచ్చాయని వీటిని త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు,క్రీడా సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్,అధ్యాపక,నాన్ టీచింగ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ మండల ఉపాధ్యక్షులు అట్టె తిరుపతిరెడ్డి**

**వాస్తవం:రామగిరి**

మంగళవారం రైతు వేదిక ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు ప్రభుత్వం అని ఆదివారంపేట మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఆదివారం పేట రైతు వేదిక వద్ద రైతుబంధు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి ఆదివారంపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ దృష్టిగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు.ఆనాడు వైయస్సార్ రైతుల కష్టాలు గుర్తించి 24 గంటల కరెంటు అందజేయగా దాన్ని కొనసాగింపుగా నేడు రేవంత్ సర్కార్ రైతు బీమా,రైతు భరోసా ముఖ్యంగా సన్న



వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించి రైతులను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రేమకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న ఆధ్వర్యంలో మైదం బుచ్చయ్య,ఎలువక కొమురయ్య,వేపచెట్టు రాజేశం,చింతల శ్రీనివాస్ రెడ్డి,దాసిపెల్లి రాజిరెడ్డి,ఎలువక శ్రీనివాస్,మచ్చకుర్తి శ్రీనివాస్,ఇల్లందుల్ల సంజీవ్,ఎండీ ఇస్మాయిల్ రైతులు మైదం సత్తయ్య,ఎలువక లచ్చయ్య, ఇల్లందుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం దండగ కాదు పండగగా మార్చింది కాంగ్రెస్



వాస్తవం న్యూస్ అందోల్.

రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మంగళవారం ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామం లో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా రైతులను ,అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయాన్ని జమచేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. సంగారెడ్డి జిల్లా లో 3,12879మంది రైతుల ఖాతాలలో రూ.383.48 కోట్ల రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు రైతు భరోసా డబ్బులను వినియోగించుకొని ధాన్యమైన ఎరువులు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలని ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ పర్యటన



వాస్తవం: రాజేంద్రనగర్.

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ పర్యటించారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చర్యలు చేపట్టి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను వారంలోపు ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇండోర్ గేమ్స్ తో పాటు స్కేటింగ్ ట్రాక్ ను, స్విమ్మింగ్ పూల్ ని కూడా పునరుద్ధరించాలని సూచించారు. వీలైనంత త్వరలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని అన్ని హంగులతో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి జోన్లలో పర్యటిస్తూ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు, అందాల్సిన సౌకర్యాలను సమకూర్చడంలో ఎప్పుడు ముందుంటామని కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈ, ఎస్ఈ ల తోపాటు చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, డిసి రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే డ్రగ్స్ కి వ్యతిరేకంగా క్లాపింగ్ వ్యాయామం

రూరల్ ఎస్ ఐ అంజయ్య

వాస్తవం వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

మాదక ద్రవ్యాలా దుర్వినియోగంఅక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే డ్రగ్స్ కి సంబందించిన నినాదాలు వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది అలాగే వారికిచే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం చేయించటం జరిగింది ఈ సందర్భంగా ఎస్ అంజయ్య మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లెట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తయారు చేయాలి



కమిషనర్ టీ. మల్లికార్జున్ గౌడ్

వాస్తవం: హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 100 రోజుల కార్యక్రమ కార్యాచరణలో భాగంగా మంగళవారం ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఉన్న షి టాయిలెట్స్ వద్ద పురపాలక సంఘ కమిషనర్ టీ. మల్లికార్జున్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కమిషనర్ శ్రమదాన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు,శానిటేషన్ సిబ్బందితో కలిసి టాయిలెట్ ముందు శుభ్రపరచడం,స్ప్రే చేయడం,బ్లీచింగ్ చల్లడం,చెత్తను తొలగించడం లాంటి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పబ్లిక్ టాయిలెట్లను వాడుకోవాలని, పట్టణంలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని, టెంపుల్ కు వచ్చే భక్తులు,పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని, ప్రజలందరూ స్వచ్ఛత లో భాగస్వాములై హుస్నాబాద్ పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తయారు చేయాలని,డంపు యార్డ్ లేని పట్టణంగా చెయ్యాలంటే పట్టణ ప్రజలు చెత్తను మూడు రకాలు 1)తడి, 2)పొడి 3)హానికరమైన చెత్త గా వేరు చేసి ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు జలంధర్, శివకుమార్, సాంబరాజు,భవాని, శారద,వెంకటేష్ , జవాన్ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



వాస్తవం, ధర్మారం :

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని దొంగతుర్తి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర భూత గడ్డ సతీష్(36) పెద్దపల్లిలో నివాసుడు అను వ్యక్తి త్రాగుడుకు బానిస అయి, తాగిన మైకంలో తన జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అతని భార్య అయిన భూత గడ్డ శ్రీలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

# గీత దాటితే వేటే

## ➤ఇన్‌ఛార్జ్ మంత్రులపై సీఎం అసహనం

- పనిచేయకపోతే డిమోషన్.. పనిచేస్తేనే ప్రమోషన్
- పనిచేయనివారిని పక్కన పెట్టుడే
- రాష్ట్రంలో పదేళ్లు అధికారం కాంగ్రెస్‌దే
- పార్టీ,ప్రభుత్వం జోడెద్దుల్లాగా పనిచేయాలి
- 2029 ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- నేతలకు సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్

**ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు.మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు.**



హైదరాబాద్:వాస్తవం

ఇన్‌చార్జ్ మంత్రుల పనితీ రుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడేదుల్లాలాగా పని చేయాలని సూచించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. రాబోయే రోజుల్లో చాలా సవాళ్లు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయని వెల్లడించారు. తాను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు .

---

# బనకచర్లపై బాబుతో చర్చలు ఎందుకు?

### చిత్తశుద్ధి ఉంటే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లండి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్ :** ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై వెళ్లాల్సింది చంద్రబాబుతో చర్చలకు కాదు.. అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కృష్ణా జలాలను తరలించి అన్యాయం చేసినట్టుగానే గోదావరిని తరలించుకెళ్ళేందుకు ఆంధ్రా సర్కార్ కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. అడ్డుకోవాల్సిన రేవంత్ రెడ్డి చోద్యం చూస్తూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. బనకచర్ల విషయంలో కాంగ్రెస్




ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరో పించారు. అందుకే మొన్న జరిగిన కేబినెట్లో సీరియస్‌గా చర్చించలేదని ఆక్షేపించారు.. చంద్రబాబు మాయలో పడి రేవంత్ రెడ్డి ఏపీకి నీళ్లు తరలిస్తుంటే అభ్యంతరం చెప్పడం లేదన్నారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు భాస్కరరావు, రవీంద్ర కుమార్, మెతుకు ఆనంద్‌తో కలిసి జగదీశ్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరిపై ట్రిబ్యునల్ ఏర్పాటు కాకముందుకే జలాలపై హక్కులు సాధించుకునేందుకు ఏపీ సీఎం చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.. గోదావరి నీటిని కృష్ణా మీదుగా ఆంధ్రకు తరలించే అవకాశాన్ని వదిలిపెట్టి రూ. 80 వేల కోట్లతో బనకచర్లను నిర్మించి తెలంగాణకు శాశ్వతంగా అన్యాయం చేసేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు.. లేని మిగులు జలాల కోసం ఆరాటపడుతూ తెలంగాణను ఎండబెట్టేందుకు కుతంత్రాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. నిలువరించాల్సిన రేవంత్ రెడ్డి గురుదక్షిణగా ఆయనకు దాసోహం అవుతున్నారని ఆరోపించారు. అందుకే అపెక్స్ కౌన్సిల్‌లో మాట ఎత్తకుండా చంద్రబాబుతో చర్చల పేరిట సంధి కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.